ప్రజాశక్తి
శుక్రవారం 26 మే 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

నిప్పుల కుంపటి

చిరుజల్లులతో ఉపశమనం · ఈదురుగాలులతో నేలవాలిన అరటి







ప్రజాశక్తి - అవనిగడ్డ, ఘంటసాల : గత కొద్దిరోజులుగా ఎండ వేడితోపాటు వడగాలు కూడా వీస్తుండడంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఉదయం 8 గంటల నుండే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపడంతో ప్రజలు బయటికి రావాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారు. గురువారం రోహిణీ కార్తె ప్రవేశించడంతో ప్రజలు ఎండవేడిని చూసి మరింత ఆందోళనకు గురయ్యారు. అయితే మధ్యాహ్నం నుండి వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు మెరుపులతో కూడిన చిరుజల్లులు కురవడంతో వాతావరణం చల్లబడింది. దీనికి తోడు ఈదురుగాలులు వీయడంతో అరటి తోటలకు నష్టం వాటిల్లింది. అరటి పంట నేలవాలింది. ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామంలో వీచిన ఈదురుగాలులకు మురాల సుబ్రహ్మణ్యం అనే రైతుకు చెందిన రెండెకరాల్లోని అరటి పంట నేలకొరిగింది. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావటంతో లాభాలు వస్తాయని ఆశపడిన రైతుకు ఈదురుగాలులతో నిరాశ ఎదురైంది.



ఈదురుగాలులకు ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామంలో నేలవాలిన అరటి తోట

దిగ్బంధనంలో రాజధాని

◆నేడు సిఎం చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పంపిణీ ◆భారీగా జన సమీకరణ ◆అధికారులకు బాధ్యతలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో జరిగే బహిరంగ సభకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి శుక్రవారం గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన సుమారు 50 వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జగన్ తొలిసారి రాజధాని ప్రాంతంలో పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా భారీ సభను నిర్వహించనున్నారు. రాజధాని అమరావతి స్థానంలో మూడు రాజధానుల ప్రతిపాదన తెరపైకి వచ్చిన అనంతరం 1252 రోజులుగా రైతులు వివిధ రూపాల్లో



ఉద్యమిస్తున్నారు. ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఓవైపు కోర్టులో న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు ప్రభుత్వానికి తమగోడు వెళ్లబోసుకుంటూనే ఉన్నారు. ఈనేపథ్యంలో సిఎం జగన్ గత మూడేళ్లుగా రాజధాని గ్రామాల్లో పర్యటనకు ఆసక్తి చూపలేదు. తొలిసారిగా శుక్రవారం ఆయన వెంకటపాలెం వస్తున్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి సిఎం వస్తుండటంతో భారీగా జనసమీకరణకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. కనీసం 60 వేల మంది సిఎం సభకు వస్తారని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధికార పార్టీలో తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలతో ఈసారి జనసమీకరణ బాధ్యతలను ఆయా జిల్లాల అధికారులకు అప్పగించారు. వాలంటీర్ల ద్వారా ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 50 వేలమంది లబ్ధిదారులు సభకు హాజరయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు వాలంటీర్లు లబ్ధిదారులను కలిసి సిఎం సభకు రావాలని సూచిస్తున్నారు. లబ్ధిదారులను తరలించేందుకు గుంటూరు జిల్లా నుంచి 900 ఆర్‌టిసి బస్సులను, ఎన్‌టిఆర్ జిల్లా నుంచి 540 బస్సులను ఏర్పాటు చేశారు. వీరితోపాటు మంగళగిరి, తెనాలి, పెదకూరపాడు, తాడికొండ నియోజకవర్గాలకు చెందిన డ్వాక్రా మహిళలు, వాలంటీర్లు, (మిగతా 6లో)

40 వేల మంది తరలింపునకు ఏర్పాట్లు

ఎన్‌టిఆర్ జిల్లా నుంచి 540 ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి విజయవాడ నుండి లబ్ధిదారులతో సహా సుమారు 40 వేల మందిని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు డిల్లీరావు నేతృత్వంలో ఆయాశాఖల జిల్లా అధికారులు, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గత రెండు రోజుల నుండి కసరత్తు చేశారు. ముఖ్యంగా జన సమీకరణతోపాటు వారిని తరలించేందుకు 540 ఆర్‌టిసి బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశారు. నగరంలోని మూడు సర్కిళ్లలోని (మిగతా 6లో)



మాట్లాడుతున్న డిఆర్‌ఓ కె.మోహన్‌కుమార్

ఎన్‌టిఆర్ జిల్లా లబ్ధిదారులు 20,589 మంది వార్త 6లో

ఉద్యోగ, ఉపాధి కల్పన బాధ్యత ప్రభుత్వాలదే

ఐసిఇయు సదస్సులో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), మచిలీపట్నం అర్బన్ : చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. 'ఉపాధి సమస్య – యువత భవిష్యత్తుపై ప్రభావం' అన్న అంశంపై ఎఐఐఇఎ మహాసభ పిలుపు మేరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన గురువారం మచిలీపట్నంలోని యుటిఎఫ్ హాలులో సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో లక్ష్మణరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రపంచీకరణ తర్వాత ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు, పారిశ్రామికీకరణ మందగింపుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బాగా దెబ్బతిన్నాయన్నారు. దీంతో నిరుద్యోగం బాగా పెరిగిందన్నారు. యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని అన్నారు. గత పదేళ్లుగా దేశంలో ఉద్యోగ అవకాశాలు పడిపోయాయన్నారు. 2022 నాటికి నిరుద్యోగం రేటు 6.95 శాతంగా ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రతి ఏటా మూడు లక్షల మంది ఉన్నత విద్య, సాంకేతిక విద్య అభ్యసించిన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం ఎదురుచూస్తుంటారని, వారికి సరైన అవకాశాలు కల్పించకపోతే, యువత పెడదారిపట్టే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని తక్షణం భర్తీ చేయాలని లక్ష్మణరావు



సదస్సులో అభివాదం చేస్తున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు, జి.కిషోర్ కుమార్, కె.ఎ.ఉమామహేశ్వరారవు తదితర నేతలు

డిమాండ్ చేశారు. అలాగే యువతకు వివిధ వృత్తుల్లో నైపుణ్యం కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదన్నారు. దీంతో యువత తీవ్రంగా నష్టపోతోందన్నారు. నియోజకవర్గాల స్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్‌సిజడ్ఐఇఎఫ్ సహాయ కార్యదర్శి జి.కిషోర్ కుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసేవరకు అన్ని సంఘాలను కలుపుకుని ఇటువంటి సదస్సులు నిర్వహించి యువతను చైతన్యపరుస్తామని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసు పెంచుకుంటూపోతూ చదువుకున్న యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ సదస్సులో ఐసిఇయు అధ్యక్షులు సుధాకర్, సహాయ కార్యదర్సులు చంద్రపాల్, సిహెచ్.కళాధర్, సహాయ కోశాధికారి ఠాగూర్ (మిగతా 6లో)

నష్టపరిహారంపై నిర్లక్ష్యం

2020లో దెబ్బతిన్న పంటలకు ఇప్పటికీ అందని పరిహారం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాల నిధిని ఏర్పాటు చేశామని, ప్రకృతి విపత్తుల వలన ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోపు పరిహారాన్ని చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన కుదరడం లేదు. 2020లో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. 2020 ఏప్రిల్ తొమ్మిదో తేదీన కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో దాళ్వా వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనాలను పూర్తి చేశారు. నిబంధనల ప్రకారం సాగు విస్తీర్ణంలో 33 శాతానికిపైగా నష్టపోయిన రైతుల జాబితాను ప్రభుత్వానికి పంపారు. దీనికి సంబంధించి 4,524 మంది రైతులకు రూ.3 కోట్ల 36 లక్షల 81 వేల 100 పరిహారం రైతులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రైతు సంఘం నాయకులు, రైతులు మంత్రి జోగి రమేష్, బందరు ఎంపి బాలశౌరిలకు వినతిపత్రాలు అందించారు. స్పందనలో పలుమార్లు అర్జీలు సమర్పించారు. డైల్ టూ సిఎంలో 1902 కు ఫోన్‌లు చేశారు. సరైన సమాధానం రాకపోవడం రైతులను కలవరపెడుతోంది.

వెంటనే రైతులకు పరిహారం ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.నాగేశ్వరరావు,

2020 ఏప్రిల్‌లో వచ్చిన అకాల వర్షాలు, వడగళ్లవానకు పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో దాళ్వా వరిసాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పులపాలైన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. రైతులు, సంఘ ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని చాలాసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందించాం. తాజాగా ఈనెల 15న మరోసారి స్పందనలో అర్జీ ఇచ్చాం. ప్రభుత్వం వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలి.

పలువురికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - భవానీపురం : జనసేన నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) పుట్టినరోజు వేడుకలు గురువారం భవానీపురంలో ఐజా గ్రూప్ సభ్యులు, జనసేన పార్టీ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గయాజుద్దీన్ (ఐజా) తన పుట్టిన రోజును పురస్కరించుకుని పలు డివిజన్లలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పలు కుటుంబాలకి ఆర్థిక సహాయం అందజేసి వితరణ చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ సిలార్‌కి రూ. 10 వేలు ఆర్థికసాయాన్ని ఐజా అందచేశారు. అలాగే ఇటీవలే కాలం చేసిన మంగమ్మ కుటుంబానికి రూ. 5 వేలు, శ్రీనివాస్‌కి రూ. 10 వేలు, అప్పాయమ్మకి రూ. 2 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఐజా మాట్లాడుతూ ఆపన్నులను ఆదుకోవడానికి తన చేతనైన


ఆర్థికసాయం అందచేస్తున్న ఐజా గ్రూప్ చైర్మన్ గయాజుద్దీన్

సాయం అందచేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. జనసేన నాయకులు అబ్దుల్ మున్నా, షేక్ ఇస్మాయిల్, సయ్యద్ అలీ, మహబూబ్, షేక్ ముసు, మైనార్టీ నాయకులు షేక్ మన్సూర్, రియాజ్, ఫిరోజ్, చోటు, భాష తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



ప్రజాశక్తి - వన్‌టౌన్ : పదవ తరగతి చదివిన తర్వాత 40 సంవత్సరాల అనంతరం కలిసిన పూర్వ విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకుంటూ కోలాహలంగా సందడి చేశారు. ఒకరినొకరు పలకరించుకుని ఆప్యాయంగా యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని మురిసిపోయారు. స్థానిక చిట్టినగర్‌లోని టేనర్ మెమోరియల్ హైస్కూల్లో 1983-84 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు స్థానిక ఓ హోటల్లో గురువారం జరిగిన గెట్ టుగెదర్ సమావేశంలో కలుసుకున్నారు. 40 ఏళ్ల అనంతరం సమావేశం అయ్యారు. అప్పటికీ, ఇప్పటికీ మారిపోయిన రూపురేఖలతో ఉన్న వారందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ 50 ఏళ్ల పైబడిన వారే కావడంతో వారి పిల్లల, మనవడు, మనవరాళ్ళ విషయాల్ని పరస్పరం పంచుకొని ఎంతో ఆనందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా సోదరీమణులను నూతన వస్త్రాలను అందజేసి సత్కరించడం విశేషం. ఈ అపూర్వ కలయికకు కారణమైన సరికొండ శ్రీనివాస్ రాజు, కూరాకుల శంకర్రావు, చిన్నికృష్ణ, విజయ తదితరులను మిత్రబృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సరికొండ శ్రీనివాసరాజును మిత్రులందరికీ ఆప్యాయంగా సత్కరించారు.

జగ్గయ్యపేటలో ముగిసిన 'ఇదేం ఖర్మ'


వినతులు రాష్ట్రకార్యాలయానికి పంపుతున్న శ్రీరాం తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణం మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జగ్గయ్యపేట నియోజక వర్గంలో విజయవంతంగా ముగిసిందని మాజీ శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య అన్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన ఫార్మెట్లను (ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను) ప్రత్యేక వాహనంలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ మంగళగిరి కార్యాలయానికి తెదేపా నేతలతో కలిసి జెండా ఊపి పంపారు. ఈ సందర్భంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన గ్రామాల్లో మంచి స్పందన లభించిందని, ముఖ్యంగా మహిళలు ఈ నాలుగేళ్లలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, విద్యుత్ చార్జీల పెంపును వివరించారన్నారు. ఇసుక పాలసీ భవన నిర్మాణ రంగానికి కోలుకోలేని దెబ్బని, దీనితో రోజువారీ కూలి పని చేసుకునే భవన నిర్మాణ కార్మికులు కూడా ఉపాధి కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కొప్పుల నాగేశ్వరరావు, షేక్ ఇంతియాజ్, షేక్ నాగుల్ మీర, రచ్చ శ్రీను, కావేటి కోటి తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని దొంగతనాలు చేసే దొంగను అరెస్టు చేసి అతని వద్దనుండి నగదు, బంగారం రికవరీ చేసినట్లు నందిగామ ఏసిపి జనార్దన్ నాయుడు తెలిపారు పట్నంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జనార్దన్‌నాయుడు మాట్లాడుతూ బుధవారం ఉదయం 8 గంటల సమయంలో జగ్గయ్యపేట సబ్ ఇన్స్పెక్టర్ బి వి రామారావు కి వచ్చిన సమాచారం ప్రకారం జగ్గయ్యపేట వైయస్సార్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టుకొని అతనని విచారించామన్నారు. అతను జగ్గయ్యపేట డాంగే నగర్ కు చెందిన పసుపులేటి శ్రీను కార్ డ్రైవర్ గా పని చేస్తూ చెడు వ్యసనలకు బానిసై మందు తాగాటం ఉంటునట్లు, జల్సాలకు డబ్బులు లేక దొంగతనం చేస్తున్నాడన్నారు. దొంగతనాలు చేసిన ప్రదేశాలు గురించి విచారించగా అతను చెప్పిన వివరాలు మేరకు అరెస్టు చేసినట్లు తెలిపారు.

కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి- ఇబ్రహీంపట్నం : లైంగిక వేధింపులు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌పై విచారణ జరిపి తక్షణమే సస్పెండ్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కొండపల్లి టౌన్ అధ్యక్ష కార్యదర్శులు కె బేబీ సరోజిని, ఎల్ పార్వతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ మహిళ సిబ్బంది పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ వచ్చిన ఆరోపణలపై ఈనెల 31న ఉదయం కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేయనున్న నేపథ్యంలో ఇప్పటికే లైంగిక వేధింపులపై కొండపల్లి మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు అందాయని సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, ఉన్నత అధికారులు ఇలా మహిళా ఉద్యోగ సిబ్బంది పై లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళలు ఏ విధంగా స్వేచ్ఛ గా ఉద్యోగం చేస్తారని ప్రశ్నించారు. సమాజంలో ఇలాంటి అధికారులు వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలు స్వేచ్ఛ గా సమాజం లో ఉద్యోగం, ఉపాధి చేసుకునే పరిస్థితి కనిపించడం లేదని పాలక ప్రభుత్వాలు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కొండపల్లి ఐద్వా పట్టణ కమిటీ డిమాండ్ చేసింది.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -(1104) ఏ.పి జెన్ కో కార్యవర్గ విటిపియస్ ప్రాంతీయ శాఖ సర్వసభ్య సమావేశం, ఏపిఇ ఇ. యూనియన్-1104 ఇబ్రహీంపట్నంలోని ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. దీనికి ఏపి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.చంద్రశేఖర్, కార్య నిర్వాహక అధ్యక్షులు యమ్. జగదీశ్వర్, కార్యదర్శి గణపతి వి.యస్.ఆర్.కె, అదనపు కార్యదర్శులు యస్.కృష్ణయ్య, యమ్. వీరాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం జెన్ కో కార్యవర్గ ఎన్నికలు జరుగగా జెన్ కో అధ్యక్షులుగా పి.వి.కృష్ణయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు గా ఆర్.సతీష్ కుమార్, కార్యదర్శిగా ఆర్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఏ. కోటేశ్వరరావు, కోశాధికారి గా పి.ఆయూబ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి జరిగిన వి.టి.పి.యస్ ప్రాంతీయ ఎన్నికలలో డి. వెంకట రమణ అధ్యక్షులు గా కె. సత్యనారాయణ కార్యనిర్వాహక అధ్యక్షులు గా, ఆర్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా, యన్.రామ మోహన్ కోశాధికారి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన జెన్ కో , వి.టి.పి.యస్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యవర్గం, ప్రాంతీయ కార్యకర్తలు అభినందించారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కు అందజేత

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని వినగడప గ్రామంలో వైయస్సార్ ఆసరా కింద 75 లక్షల రూపాయలు చెక్కును గ్రూప్ మహిళలకు గురువారం అందజేశారు. స్థానిక పిఏసిఎస్ అధ్యక్షుడు పెమ్మిరాజు ఆంజనేయులు చెక్కు అందజేసి మాట్లాడుతూ, 4 దఫాలుగా 130 గ్రూపులకు గాను 75 లక్షలు చొప్పున 3 కోట్ల రూపాయలు ఈ గ్రామానికి జమైనట్లు వివరించారు. ఈ డబ్బుతో మహిళా కుటుంబాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.

వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు 18వ రోజు గురువారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. మొదటగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. అనంతరం జనరల్ నాలెడ్జి పై ప్రశ్న, జవాబులను విద్యార్థులచే చెప్పించారు. విద్యార్థు లచే సరదా కార్యక్రమంలో ఆటలు, నత్యం చేయించారు. తరువాత మునిసిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు పాల్గొని గ్రంధాలయంను విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని, మంచి జ్ఞానం సంపాదించుకుని అందరూ ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. కాంట్రాక్టర్ శ్రీను, చిరంజీవి, సామియేలు, ఖాదర్ బాబులతో కలిసి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. గ్రంథపాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంధాలయ సిబ్బంది శ్యామల, ఉపాధ్యాయులు డి.బాబురావు, సత్యవతి పాల్గొన్నారు. ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం, పెనుగొ లను గ్రంధాలయ శాఖలో గురు వారం పరమానందం శిష్యుల కథలు, అంతర్జాతీయ పిల్లల దినోత్సవంపై అవగాహన, క్యారమ్స్, ఇంగ్లీష్ భాష పై అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయా ఇన్చార్జిలు జ్యోతిర్మయి, నాగేశ్వరరావు తెలిపారు.



'మన ఊరు మన గ్రంథాలయం'

ప్రజాశక్తి -తిరువూరు : చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో పఠనాసక్తిని పెంచి, స్మార్ట్ ఫోన్ వినియోగం తగ్గించేందుకు 'మన ఊరు మన గ్రంధా లయం' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు జెవివి ప్రతినిధి ఎం.రాం ప్రదీప్ తెలిపారు. తిరువూరు మండ లంలోని గానుగపాడులో గురువా రం విద్యార్థులతో బుక్ బ్యాంక్ ఏర్పా టు చేయించడం, దాతల సహ కారం తో పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు కొనుగోలు చేయడం, తెలుగు రాష్ట్రా లలోని వివిధ రచయితల నుంచి పుస్తకాల సేకరించి విద్యార్థులకు ఇవ్వడం వంటివి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. వేయి పుస్త కాల సేకరణ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ ఎంసెట్‌లో తిరువూరు విద్యార్థికి 645వ ర్యాంక్

ప్రజాశక్తి -తిరువూరు : తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో తమ విద్యార్థి పసుపర్తి హరిన్ గుప్తా ఇంజ నీరింగ్ లో స్టేట్ 645వ ర్యాంక్ సాధించి నట్లు తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుక్కపల్లి శేషగిరిరావు తెలిపారు. అంతేకాకుండా మెడి కల్ విభాగంలో సరికొండ రాజేంద్ర రాగూర్ రాజు 1947వ ర్యాంక్, గుడ్డు రు నితిన్ సాయి ఇంజినీరింగ్ 4014వ ర్యాంక్ , కుక్కపల్లి సాయి విశ్వంత్ 4340వ ర్యాంక్ సాధించినట్లు తెలిపా రు. మంచి ర్యాంకులు సాధించిన వి ద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు కళా శాల కర స్పాండెంట్ వేమూరు నాగేశ్వరరావు, చైర్మన్ దిరిశాల హనుమంత రావు , డైరెక్టర్లు తూముల సూరిబా బు, కాటంనేని నరసింహారావు, అధ్యాపకు లు గురువారం కళాశాలలో అభినందించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- తిరువూరు : తిరువూరు పట్టణ పరిధిలో గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 5వార్డులో గుర్తించిన సమస్యలకు కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొక్కిలిగ డ్డ రక్షణనిధి గురువారం భూమిపూజ చేశారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్ర మాలను విస్తతంగా చేపట్టుతున్నట్లు ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్మన్లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

లెజండరీ అవార్డుల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భవానీపురం : విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహిస్తున్న విశ్వకర్మ నేషనల్ సమ్మిట్ మరియు విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కార్యాలయంలో కార్యక్రమ వివరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ విశ్వకర్మ నేషనల్ సమ్మిట్ ఏడవ వార్షికోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పది రాష్ట్రాల నుండి ఆయా రంగాల్లో నిష్ణాతులైన విశ్వకర్మలు విచ్చేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన విశ్వకర్మలకి దాదాపు 100 మందికి విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సంక్షిప్త నాటక ప్రదర్శన మొదలగు సాంస్కతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్పగిరి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి, విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు కోసూరి రమేష్ పాల్గొన్నారు.



విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో గురువారం ఉదయం నిర్మాణంలో ఉన్న ఇంటిని తడిపేందుకు వెళ్లి మోటర్కు విద్యుత్తు సరఫరా రావడంతో షాక్ గురై ఓ యువకుడు మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు మేరకు కొడాలి గ్రామానికి చెందిన జగనన్న లేఅవుట్ లో కొడాలి వెంకటేశ్వరరావు కొత్తగా ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్నారు. వెంకటేశ్వరరావు కుమారుడు గోపి (27) గురువారం ఉదయం ఇంటిని తడిపేందుకు వెళ్లి విద్యుత్తు మోటార్ వేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై కుప్పకూలిపోయాడు. దీంతో సంఘటన స్థలంలోనే గోపి మతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కుడిపూడి శ్రీనివాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే గోపి హఠాన్మరంతో కొడాలి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం


ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో చాట్రగడ్డ రంగారావుకి చెందిన పూరిల్లు, మేకల చావిడి, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి గురువారం పూర్తిగా దగ్నమయ్యాయి. అవనిగడ్డ అగ్నిమాపక అధికారి పి వి ఎస్ ప్రసాద్, సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో మేకల్ని అమ్మి ఇంటిలో దాచిన, నాలుగు లక్షల 50 వేల రూపాయల నగదు, బంగారం, ఇంటి డాక్యుమెంట్లు, గహ ఉపకార వస్తువులు పూర్తిగా దగ్నం అయ్యాయని బాధితులు వాపోతున్నారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక శాంతివద్దుల ఆశ్రమంలో కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య 69వ పుట్టినరోజు సందర్భంగా వద్ధులకు చీరలు, మామిడి పండ్లు, అన్నదానం నిర్వహించారు. తొలుత కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షులు పోకూరి మోహన్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, శేగురామారావు, కొల్లాబత్తుల రామకష్ణ, బొప్పన కుటుంబరావు, లింగం చిట్టిబాబు, ఎన్టీఆర్ వాకర్స్ అధ్యక్షులు ఆర్జా ప్రసాద్, బ్రహ్మాజీ, చింతా రామకష్ణ, ఉమా శంకర్, తిరుపతయ్య, రూప్‌చంద్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

వాలంటీర్ల సేవలు అభినందనీయం : ఎంఎల్ఎ


ఉంగుటూరు మండలంలో...


ఉయ్యూరులో...

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ సచివాలయ ఉద్యోగుల, గ్రామ వాలంటీర్ల సేవలు అభినందనీయమని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు సీఎం జగన్మోహనరెడ్డి అందించిన ప్రతి సంక్షేమ పథకాన్ని సక్రమంగా ఇంటి వద్దనే అందుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో కనిపించే సంతోషం వెలకట్టలేనిది అన్నారు. గురువారం చల్లపల్లిలో గ్రామ వాలంటీర్లుకు పురస్కారాలు ప్రదానం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ లంచాలు లేకుండా లక్షలాది యువతకు గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కిందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థ నేడు ప్రతిపక్ష టీడీపీ వెన్నులో వణుకు పుట్టిస్తుందని అన్నారు. వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు, మండల పరిషత్ అభివద్ధి అధికారిని కె అరుణ కుమారి, మోపిదేవి ద్వారకానాథ్ , వైసీపీ నాయకులు ఫేక్ నసీం ఘోరి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఉయ్యూరు మండలంలోని వాలంటీర్లకు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సేవా పురస్కారాలు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. సేవా మిత్ర సేవా రత్న సేవ వజ్ర.. అవార్డులు ప్రధానం చేశారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం పొట్టిపాడు సచివాలయం 14 మంది వాలంటీర్లకు ఎంపీపీ వి.సరోజినీ, పొట్టిపాడు సర్పంచ్ కె.జ్యోతి, ఎంపిడిఓ జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షతన సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు నాయకుల పరామర్శ



ప్రజాశక్తి- చల్లపల్లి : చల్లపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు నెరుసు నాగేశ్వరరావును గురువారం ఎన్టీఆర్, కష్ణాజిల్లాల భవాని నిర్మాణ కార్మికుల ప్రధాన కార్యదర్శులు పిల్లి నాగేశ్వరరావు, కెవి గోపాలరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లాలు పరామర్శించారు. నాగేశ్వరరావు భార్య నెరుసు గీత ఇటీవల మరణించటంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే స్థానిక నారాయణరావు నగర్ లో అనారోగ్యంతో బాధపడుతున్న భవన నిర్మాణ కార్మికుడు ముత్యాల రామకష్ణను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత


సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక ఆది వెలమ సంఘం కార్యాలయంలో డా పివిఆర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ పిల్లారి శెట్టి వెంకట రమేష్ బాబు(హైదరాబాద్) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సాయం, చదువుకు సంబంధించిన ల్యాప్‌టాప్ అందించారు. విద్యార్థుల చదువులు ఆర్థిక ఇబ్బందులతో అగకూడదని చారిటబుల్ ట్రస్టు నుండి మచిలీపట్నం, కలిదిండి, కాకినాడ, హైదరాబాదుకు చెందిన విద్యార్థులకు గత 4 ఏళ్ళ నుండి ఆర్థిక సాయం చేస్తున్నారు. దానిలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మచిలీపట్నంకు చెందిన విద్యార్థిని మాది రెడ్డి రామలక్ష్మికు రూ 40 వెలు విలువగల ల్యాప్ టాప్, మాది రెడ్డి కామేష్ రూ 10 వేలు ఆర్థిక సహాయంను అది వెలమ సంఘం మాజీ అధ్యక్షులు పిళ్ళారి శెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లరిశెట్టి సత్యన్నారాయణ, మాదిరెడ్డి హరి, ఆంజనేయులు, ఈశ్వర్రెడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం తాళ్ళపాలెం పంచాయతీ జొన్నలవారి మోడు గ్రామ జన సైనికుడు జొన్నల స్వామి ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ అవసరాల నిమిత్తం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ పదివేల రూపాయలు ఆర్థిక సాయం గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు.

మంచినీరు అందించాలని కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-గుడివాడ : వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము సమకూర్చిన తాగునీరు ట్యాంకర్లకు పురపాలక సంఘ అధికారులు తాగునీటిని అందించాలని కోరుతూ టిడిపి నాయకులు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణకు వినతి పత్రం అందజేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ట్యాంకర్లకు తాగునీరు అందించాలంటూ టిడిపి నాయకులు నిరసన తెలిపారు. తూర్పు కష్ణా డెల్టా కమిటీ మాజీ చైర్మన్ గుత్తా చంటి మాట్లాడుతూ తాగునీటి సమస్యలతో తన వద్దకు వచ్చిన ప్రజల ఇబ్బందులను గుర్తించి వెనిగండ్ల రాము నీటి సమస్యను పరిష్కరించేందుకు ఫౌండేషన్ ద్వారా రెండు ట్యాంకర్లను ఉచితంగా సమకూర్చారన్నారు. ట్యాంకర్‌లకు తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. టిడిపి నాయకులు మహమ్మద్ ఖాసిం(అబూ) మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాము సమకూర్చిన ట్యాంకర్లకు తాగునీరు అందించాలని, అవసరమైతే పురపాలక సంఘానికి నిబంధనల ప్రకారం నిర్దేశిత రుసుం కూడా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం, గడ్డం ప్రకాష్ దాస్, గుడివాడ జోన్స్, చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు, నిమ్మగడ్డ సత్యసాయి, సిరిపురపు తులసి రాణి, వెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు


సర్టిపికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు అవకాశాలు మెరుగు పడతాయని, ఈదిశగా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, నేషనల్ అకాడ మి ఆఫ్ కనస్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలంక కాలనీలో స్కిల్ హబ్ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. శిక్షణ సంస్థలో అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, అసిస్టెంట్ మేసన్ శిక్షణ పూర్తిచేసుకున్నవారికి గురువారం సర్టిఫికెట్లు, ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ ప్రాధాన్యత నిస్తుందన్నారు. త్వరలో ఈ సెంటర్లో మరిన్ని కొత్తకోర్సులు ప్రారంభించేందుకు కషి చేస్తున్నామన్నారు. ప్రతి యువకుడు ఏదో ఒక రంగంలో నైపుణ్యాన్ని ప్రదర్శించుకుని వారి కాళ్లమీద నిలబడి మరికొంత మం దికి ఉపాధి కల్పించేలా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. నగరపంచాయతీ చైర్మన్ వి. సత్యనారాయణ, వై చైర్మన్ ఎస్. సురేశ్బబు, కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, న్యాక్ అడిషనల్ డైరెక్టర్ పవన్ పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, యువనేత సింహాద్రి వికాస్‌లు ఇంటింటికి తిరుగుతూ, ఆ కుటుంబం పొందిన సంక్షేమ ఫలాలు వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొలాలలో కూలి చేసుకుంటున్న కూలీల దగ్గరకు వెళ్లిన సింహాద్రి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొక్కిలిగడ్డ గ్రామ కన్వీనర్ రాయన సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, నాయకులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మాజీ సమితి అధ్యక్షుడు దిరిశము ప్రభాకర్ రావు 33వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ఐఆర్ఎస్ అధికారి సుధాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ కేసర్ కే ప్రసాద్ ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చటంకోసం మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దిరిసం సోదరులు రత్నాకర్, ప్రేమాకర్, దళిత నాయకులు పినమాల నాగ కుమార్, ఎంజి రవి మట్ట పాల్గొన్నారు.

రహదారిపై కూలిన భారీ వృక్షాలు

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలంలో గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు ఘంటసాల మండలం కొడాలి - శ్రీకాకుళం ప్రధాన రహదారిపై నల్లగుంట చెరువు సమీపంలో 10కి పైగా భారీ చెట్లు నేలకొరిగాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



స్పోకెన్ ఇంగ్లీష్ బోధన

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శ్రీనివాస శర్మ విద్యార్థులకు



స్పోకెన్ ఇంగ్లీష్ బోధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ప్రతీ ఒక్కరికీ తమ మాత భాషతో పాటు ఇంగ్లీష్ భాష అవశ్యకత చాలా ఎక్కువగా ఉందని అన్నారు. తరచూ ఇంగ్లీషు మాట్లాడటం, అర్థం చేసుకోవటం, రాయటం, చేయాలని కేవలం మాట్లాడటం పైనే దష్టి పెడితే ఇంగ్లీషు భాష రాదని అన్నారు. నిత్య జీవితంలో ఇంగ్లిష్ పదాలు వాడటం అలవాటు చేసుకుంటే భాష మీద మెల్లగా పట్టు వస్తుంది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు టంగ్ ట్విస్టర్స్ పలకటం లో శిక్షణ ఇచ్చారు. సాధన చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి, గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధన లక్ష్మి, సిబ్బంది కుమారు, ఫణి బాబు, గోపాలరావు, దుర్గాంబ, శ్రీనివాస శర్మ, యం.రమాదేవి ఎన్.పద్మావతి, నిర్వాహకులు గంధం ఝాన్సి పాల్గొన్నారు.



315 డస్ట్‌బిన్‌లు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 315 డస్ట్‌బిన్‌లను, కౌమారదశ ఆడపిల్లల పర్సనల్ హైజీన్‌కు సంబంధించి 500 ఐఇసి మెటీరియల్‌ను ఆ సంస్థకు సంబంధించిన చీఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్.జయంతి, డిప్యూటీ మేనేజర్ కష్ణ చైతన్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ముత్తు రామకష్ణ , సోనీ గోపిక ప్రసాద్ విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయములో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే. వి సత్యవతి అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) మాట్లాడుతూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ డస్ట్ బిన్‌లను, 500 ఐఇసి మెటీరియల్ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఆ సంస్థను అభినందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందజేసిన సరుకులతో సోలార్ ఎనర్జీకి సంబంధించి కూడా తమ సహకారం ఉంటుందని ఆ సంస్థ తెలిపిందని అదనపు కమిషనర్ అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా భవిష్యత్తులో వివిధ కార్యక్రమాలు చేసే సంస్థలతో కలిసి విజయవాడ నగర అభివద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

విద్యార్థులకు డాన్స్ తరగతులు

ప్రజాశక్తి-విజయవాడ: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం డాన్స్ మాస్టర్ బిట్ర రాహుల్ కుమార్ విద్యార్థులకు డాన్స్ నేర్పించారు..విద్యార్థులు కూడా చాలా ఉల్లాసంగా,ఉత్సాహంగా డాన్స్‌లు చేశారు. డఫ్ అండ్ డమ్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎం.కనకారావు విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ నేర్పించి అనంతరం పేపర్ మీద డ్రాయింగ్స్ వేయించి రంగు పెన్సిళ్లతో విద్యార్థులచే రంగులు వేయించారు. జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ "అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం" సందర్భంగా తప్పిపోయి వచ్చిన పిల్లలను పూర్వం రోజుల్లో సోషల్ మీడియా లేదు,ప్రస్తుతం సోషల్ మీడియా ఉంది కాబట్టి తప్పిపోయిన పిల్లలను సోషల్ మీడియా ద్వారా వాళ్ల తల్లిదండ్రులు దగ్గరకు చేర్చితే మానవత్వం చాటుకున్న వాళ్ళు అవుతాము అని విద్యార్థులకు తెలిపారు. 1983లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25 ను ఏటాన్ పాట్జ్ జ్ఞాపకార్థంగా జాతీయ పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు అని తెలియజేసారు. అనంతరం విద్యార్థులు చదవడం, పొడుపు కథలు, సామెతలు, పాటలు, డాన్స్ చేశారు. కవి, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు పిల్లలకు అరచేతి ని ఉపయోగించి కోడి బొమ్మ ని ఎలా డ్రాయింగ్ చేయాలో ట్రిక్ చెప్పి, అనంతరం కోడి బొమ్మను గీసి విద్యార్థులచే వేయించారు. యోగా మాస్టర్ నారాయణ విద్యార్థులకు యోగా నేర్పించారు.అనంతరం విద్యార్థులచే ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ. రామచంద్రుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి ఆలయం దుర్గగుడిలో ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకానికి అయ్యప్ప నగర్, విజయవాడకు చెందిన నర్రా మల్లేశ్వరరావు, శ్రవణ్ కష్ణ మరియు కుటుంబ సభ్యులు రూ.1,01,116, అలాగే మరో



దాత అశోక్ నగర్, విజయవాడకు చెందిన భరత్ మద్దినేని, సేవిత మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116 గురువారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబాలకు ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ రాంబాబు,ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. దుర్గగుడిలో గురువారం షష్టి సందర్భంగా ఆలయ అర్చకులుచే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు. షష్టి సందర్భంగా భక్తులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంలో విశేషంగా పాల్గొని తిలకించారు.

అరెస్టు కాకుండా తల్లిని అడ్డుపెట్టుకోవడం దారుణం : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్: సీబీఐ అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికే దైవంలాంటి తల్లిని అడ్డంపెట్టుకొన్న అవినాష్ రెడ్డి ఆడుతున్న డ్రామాలు, హాలీవుడ్, బాలీవుడ్ సినిమాల్ని తలదన్నేలా ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనతల్లి ఆరోగ్యం నిజంగా బాగోలేకపోతే, అవినాష్‌రెడ్డి సీబీఐ వారికి ఆమెను ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. సీబీఐని దగ్గరకురానివ్వకుండా తన గూండాలు, రౌడీలను ఎందుకు అడ్డంపెట్టుకున్నాడని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. సీబీఐ తక్షణమే రంగంలోకి దిగి, బయట రాష్ట్రాల పోలీసులు, కేంద్ర బలగాల సాయంతో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అవినాష్ రెడ్డి సీబీఐకి దొరికితే తనగుట్టు బయటపడుతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి కావాలని ఈ వ్యవహారాన్ని సాగదీస్తున్నాడని ఆరోపించారు. గొడ్డలిపోటుకి బలైన వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యకేసు వ్యవహారంలో



మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న

అవినాష్ రెడ్డి పాత్రధారి అయితే, జగన్మోహన్ రెడ్డి సూత్రధారి అని ప్రజలకు తెలిసిందన్నారు. బాబాయ్ కూతురైన సునీత గోడుకూడా వినని దుస్థితిలో జగన్మోహన్ రెడ్డి ఉండటం సిగ్గుచేటని వెంకన్న విమర్శించారు. చంద్రబాబుపై, ఆయన కుటుంబంపై ఇష్టానుసారం మాట్లాడుతున్న వైసీపీనేతలు, మంత్రులు సంస్కారహీనులని అన్నారు. రాష్ట్రంకోసం, ప్రజలకోసం త్యాగంచేసిన కుటుంబం గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

అందుబాటులో ప్లాటినం ఎవారా ఆభరణాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

వేసవి సెలవులు ప్రయాణాల కోసం ప్లాటినం ఎవరా ఆభరణాలను సరికొత్తగా తీసుకువచ్చినట్లు ప్లాటినం షోరూమ్ ఇన్‌ఛార్జి కె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాటినం ఎవారా నుండి సమకాలీన డిజైన్లు వ్యక్తిగత ప్రయాణ శైలికి అందాన్ని, గాంభార్యాన్ని జోడించి వివిధ వస్త్రధారణలకు, సందర్భాలకు సరిపోయే విధంగా సులభంగా ధరించవచ్చని తెలిపారు. ప్రయాణాలలో ఆభరణాలతో సహా తక్కువ లగేజికి ప్రాధాన్యత ఇవ్వడం అనేది అన్ని ప్రయాణ అవసరాలకు అన్ని రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుండి రూపొందించబడిన ప్లాటినం ఎవారా కలెక్షన్లలో ప్రతి భాగాన్ని ప్రయాణికులకు అనుగుణంగా అందిస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల జీవితాలతో జగన్ చెలగాటం : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగనన్న విద్యా దీవెన వసతి దీవెన పథకాలతో రాజకీయం చేస్తూ ఓట్ల రాబట్టుకోవడం కోసం విద్యార్థులతో సీఎం జగన్ మోహన్ రెడ్డి చెలగాటమాడుతున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కింద సుమారుగా నాలుగు దఫాలకి కింద రూ.5 కోట్ల బకాయిలు వున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ ఐదు వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉండటం వల్ల విద్యార్థులకి కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వక తిప్పుతా ఉంటే ఆ విద్యార్థులు ఏం చేయాలో పాలుపోక తల్లిదండ్రులు కూడా ఫీజులు కట్టుకునే పరిస్థితి లేక వడ్డీలకు అప్పు చేసి డబ్బులు తెచ్చుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పదకాలకు సంబంధించి కేవలం సాక్షిలో ప్రకటనల కోసమే 125 కోట్ల నుండి 150 కోట్లు ప్రభుత్వ ధనం ఖర్చు చేసిన మాట వాస్తవం కాదా అని మహేష్ ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు కాక ఈ సంవత్సరం సుమారు 60 వేల నుంచి 70 వేల మంది విద్యార్థులు తెలంగాణకు వెళ్లిపోయారన్నారు. ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడిపోతున్నారని, వారికి ఉద్యోగాలు రాక, స్థిరత్వం లేక వారు పెళ్ళికాని ప్రసాదుల్లా మిగిలిపోతున్నారంటే ఆ దుర్మార్గమైన పరిపాలన విధానం వలనేనని మహేష్ ఘాటు విమర్శలు చేశారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి: టిడిపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.ఎస్ బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, జగన్ మోహన్ రెడ్డి అరాచకపాలన మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వుందని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ఘనవిజయం సాధించడం ఖాయమని టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ రూపకల్పన చేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగింపు సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రధాన సమస్యల మీద ప్రత్యేక దష్టి సారించామన్నారు. అన్ని సమస్యలను రాష్ట్ర పార్టీ దష్టికి , ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) దష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కషి చేస్తామని బేగ్ అన్నారు. హజ్ కమిటీ నిర్మాణం, స్టేడియం నిర్మాణం, కొండ ప్రాంత ప్రజల ఇళ్లపట్టాల సమస్యలు, నియోజకవర్గంలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని, స్థానిక శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్‌ను బేగ్ డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఎన్నికల విభాగం కన్వీనర్ పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు 165 రోజుల పాటు క్షేత్ర స్థాయిలో డివిజన్ పార్టీ అధ్వర్యంలో ఎన్నికల విభాగం నియోజకవర్గ పరిధిలోని 44,115 కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి సమస్యలు సేకరించి డిజిటల్ విధానంలో రాష్ట్ర పార్టీకి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకష్ణ, క్లస్టర్ ఇంఛార్జిలు ధనేకుల వెంకట సుబ్బారావు, బెవర సాయి సుధాకర్, యేదుపాటి రామయ్య, నందం భవాని ప్రసాద్, సయ్యద్ కరీముల్లా, పలు డివిజన్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



ఎడిసిపిగా రమణమూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా కమిషనర్ ఆఫ్ టాస్క్ ఫోర్సు ఎడిసిపిగా జి.వి.రమణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు డి.ఎస్.పి.లు అడిషనల్ ఎస్.పి.లుగా పదోన్నతి నేపధ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్‌లో కమీషనర్ అఫ్ టాస్క్ ఫోర్సు ఎసిపిగా విధులు నిర్వహిస్తూ ఆడిషనల్ ఎస్.పి.గా పదోన్నతి పొంది, కమీషనర్ అఫ్ టాస్క్ ఫోర్సు ఎడిసిపిగా జి.వి.రమణమూర్తి నియమితు లయ్యారు. గురువారం కమీషనర్ అఫ్ టాస్క్ ఫోర్సు కార్యాలయంలో జి.వి.రమణమూర్తి ఆడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (సి.టి.ఎఫ్.)గా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

నేటి నుండి శ్రీకృష్ణ నామ జప యజ్ఞం

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్థానిక కొత్తపేట హిందూ హైస్కూల్ ఆవరణలో లోక కళ్యాణార్థం కోటి శ్రీకష్ణనామ జపయజ్ఞము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ రామానంద గౌడీయ మఠం కొవ్వూరు శ్రీ త్రిదండి స్వామి శ్రీ భక్తి విబుద వామన్ మహారాజు గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా మహారాజు మాట్లాడుతూ శ్రీ రామానంద గౌడీయ మఠం కొవ్వూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ శుక్రవారం నుండి జూన్ 1 తేదీ వరకు కోటి శ్రీకష్ణ నామ జప యజ్ఞం నిర్వహించబడుతుందని తెలిపారు. లోక కళ్యాణార్థం ఈ జపం నిర్వహిస్తున్నామని యావన్మంది భక్తులు ఈ యొక్క భగవత్ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కపాకటాక్షాలు పొందగలరని కోరారు. ముఖ్యంగా ఈనెల 31వ తేదీ బుధవారం ఉదయం ఆరు నుండి సాయంత్రం ఆరు గంటల వరకు దేశం నలుమూలల నుంచి విచ్చేసే ప్రముఖ స్వామీజీలు మరియు వేలాది మంది భక్తులతో కలిసి కష్ణనామ జప యజ్ఞం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ యజ్ఞ మహోత్సవాన్ని దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలిపారు.. ఈ సందర్భంగా కార్యక్రమ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహరాజులైన గోవింద మహారాజ్, నిష్కంచన మహారాజ్, వివేక బోధయన మహారాజ్, విష్ణు మహారాజ్, సుధిర దామోదర మహారాజ్, జనార్ధన మహారాజ్, కష్ణ బ్రహ్మచారి, కొలిపర మల్లీ తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో గృహాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలో 8,912 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పట్టాలను అందచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనీ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం, పురోగతి, వసతుల కల్పన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించేందుకు గురువారం సాయంత్రం ఆయన గుడివాడ వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ టిడ్కోలో మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలనీ, రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. టిడ్కో గృహాలకు తుది మెరుగులు దిద్దాలని కోరారు. త్వరలో ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఇంటి పట్టాలను సీఎం లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. గుడివాడ మండలం మల్లయపాలెం లోని టిడ్కో ఇళ్ల నిర్మాణాల పురోగతి పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు . త్వరలో ముఖ్యమంత్రి గుడివాడలో పర్యటించి టిడ్కో గహ సముదాయాలను లబ్ధిదారులందరికీ అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 80 ఎకరాలలో 8,912 టిడ్కో గృహాలను మొదటి, రెండు దశల్లో నిర్మాణాలను చేపట్టి అన్ని మౌలిక వసతులను కల్పించి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మిగిలిన మైనర్ పనులు భూమిని మెరక చేయడం, ముఖద్వార నిర్మాణం వంటి పనులు పూర్తవుతున్నాయని చెప్పారు. 177 ఎకరాలలోని మల్లయ్య పాలెం జగనన్న ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలిస్తూ, లేఅవుట్లో మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులు గహాలను త్వరితగతిన నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. మంజూరైన 4 వేల గృహాలలో 2,100 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆయనకు అధికారులు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణ, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.చిన్నోడు,ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దారు కే.ఆంజనేయులు, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్,విద్యుత్ శాఖ ఏడి వెంకటేశ్వర్లు, గ్రామ మండల సర్వే అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

వేగంగా గృహ నిర్మాణాలు జరిగేలా చర్యలు

పమిడిముక్కల తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-పమిడిముక్కల

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నామని పమిడిముక్కల తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం గృహ నిర్మాణం, రీసర్వే వంటి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలను అధికార యంత్రాంగం ద్వారా అవంలయేృలా కృషిచేస్తున్నామన్నారు. గృహ నిర్మాణం, రీసర్వే, వ్యవసాయం, జగనన్న పాలవెల్లువ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతి తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజబాబు ఆదేశాల మేరకు పమిడిముక్కల మండలంలో అన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పమిడిముక్కల మండలంలో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని సాధించటానికి కృషిచేస్తున్నామన్నారు. పమిడిముక్కల మండలంలోని మంత్రివాడ, నారాయణపురం, మంటాడ గ్రామాల్లో గృహనిర్మాణాలను లబ్ధిదారులు వేగంగా చేపట్టారన్నారు. లంకపల్లి, చోరగుడి గ్రామాల్లో పాక్షికంగా జరుగుతున్నాయన్నారు. పమిడిముక్కల, తాడంకి, అమీనాపురంలో వేగవంతం చేయాల్సివుందన్నారు. ప్రతివారం ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేకంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నామన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు.





నిర్మాణంలో ఉన్న గృహాలు

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి : వ్యకాస

ఉయ్యూరు : ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం కూలీ జొన్న సాంబశివరావు (63) పనిప్రదేశంలో మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబ సభ్యులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆకవరపు తిరుపతయ్య, బి.రాజేష్ ముదునూరులో పరామర్శించి ఓదార్చారు. మృతుడు సాంబశివరావుది నిరుపేద కుటుంబమనీ, ఉండటానికి నివాస ఇల్లు కూడా లేదని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించటంతోపాటుగా పక్కా గృహం కూడా కేటాయించాలని కోరారు.



పరామర్శిస్తున్న నాయకులు

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు పి.రాము మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కొలువుతీరిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగులు వారు ఆశించిన విధంగా అనేక మేళ్ళు జరుగుతాయని, రాజకీయ హామీగా పాదయాత్రలో చేసిన వాగ్దానాలన్నీ నెరవేరతాయని, యావత్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెట్టుకున్న ఆశలు నేటికీ నెరవేరలేదన్నారు. డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోగా ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తూ చుక్కలు చూపిస్తోందన్నారు. 1993 నవంబర్ 25 కంటే ముందు నియమితులైన ఎన్ఎంఆర్, డైలీవేజెస్, కంటింజెంట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, అన్ని శాఖలలో డి.ఎస్.సి. ద్వారా నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీతాలు (సమాన పనికి సమాన వేతనం) ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తిన సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను సమావేశ పర్చి సమస్యలు చర్చించి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తోట వర ప్రసాద్, మాట్లాడుతూ 11వ పి.ఆర్.సి. అమలులో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలలో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను, డి.ఎ. ఎరియర్సును తక్షణమే విడుదల చేయాలన్నారు. 12వ వేతన సవరణ సంఘం నియమించకుండానే ఉద్యోగ సంఘాలతో నేరుగా సంప్రదింపులు జరిపి 12వ వేతన సవరణను చేయాలన్నారు. ఈ దీక్షల్లో ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షులు రోజ్ కుమారి, సీతారామయ్య, సురేశ్ నాయక్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు రామారావు, బాలాజి, సత్యనారాయణ, పవన్ కుమార్, సాయిరామ్, మహేష్, బ్రహ్మానంద బాబు, శివరామ, కోశాధికారి పాండు రంగా ప్రసాద్, మచిలీపట్నం తాలూకా సభ్యులు మచిలీపట్నం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ పి.పరమేశ్వరరావు, కార్యదర్శి బాలభాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సలీం, ఉపాధ్యక్షులు సి.శాంత, జీవీడియన్ ప్రసాద్ కె.వి లోకేశ్వరరావు, సత్యనారాయణ, రాంప్రసాద్, శ్రీనివాసరావు, రామ్ కుమార్, సహాయ కార్యదర్శులు పి.శ్రీనివాసరావు,పి.రవీంద్రబాబు, డి.ప్రకాష్, సిహెచ్ శ్రీధర్, ఇద్దైతుల్లా, ఎస్.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

మేచినేని బాబుకు పితృవియోగం

ప్రజాశక్తి-గన్నవరం

వైసిపి జిల్లా నాయకుడు, ముస్తాబాదకు చెందిన ప్రముఖ టుబాకో వ్యాపారి మేచినేని వెంకట శివ సత్యనారాయణకు పితృవియోగం కల్గింది. గురువారం బాబు తండ్రి మేచినేని రామారావు (95) విజయవాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. భౌతిక కాయాన్ని ముస్తాబాదలోని స్వగృహానికి తీసుకొచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ గ్రామానికి వెళ్లి రామారావు భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. గన్నవరం ఎంపీపీ అనగాని రవి, మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, కాపు ఐక్య సమ్మేళనం గన్నవరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోపిశెట్టి వీరస్వామి, వంశీ యూత్ నాయకులు ఓలుపల్లి మోహనరంగా, ముస్తాబాద గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు రామారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామారావుకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మేచినేని బాబు వంశీ అనుచరుడుగా ఉంటూ వైసిపిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలోని స్మశాన వాటికలో రామారావు భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీ, ఇన్‌సెట్‌లో మేచినేని రామారావు

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయం వద్ద వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేసినట్లు గ్రంథాలయ అధికారిణి టి.వాణి తెలిపారు. గత కొద్ది కాలంగా వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 6,7,8 తరగతుల విద్యార్థి విద్యార్థులకు విజ్ఞానం పెంచుకునే విధంగా అనేక పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చివరి రోజున మెరిట్ సర్టిఫికెట్లు, మెమొంటోలు ఇస్తామని తెలిపారు.



పాల్గొన్న విద్యార్థులు

వాలంటీర్లు ప్రజల మన్ననలు పొందాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం

వాలంటీర్లు ప్రజల మన్నలను పొందాలని ఎంపీపీ అనగాని రవి అన్నారు. గురువారం మండలంలోని అల్లాపురం పంచాయతీ కార్యాలయంలో 10 మంది ఉత్తమ వాలంటీర్లకు సేవా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లటంలో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్న బాబు, కార్యదర్శి ఏ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఉపసర్పంచ్ శివప్రసాద్ పాల్గొన్నారు.



వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంపిపి అనగాని రవి, డొక్కు సాంబశివరావు



ఆర్‌టిసి కార్గో లైసెన్స్ కూలీలు నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : ఏపిఎస్‌ఆర్‌టిసి కార్గోలో లోడింగ్, అన్లోడింగ్ పనులు నిర్వహించే లైసెన్స్ కూలీలకు రేట్లు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్ వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ కార్గో కార్యాలయం వద్ద గురువారం కార్మికులు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హమాలీలకు ఈ ఏడాది ఫిబ్రవరి నుండి లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు పెంచాలని నిబంధన ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్గో హమాలీ లైసెన్స్ కూలీల సంఘం రాష్ట్ర కార్యదర్శి వేముల రాంబాబు పాల్గొన్నారు.

మంగళగిరి 4వ వార్డు కొండ ప్రాంత ప్రజలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణం 4వ వార్డులోని ఎస్టీ కాలనీలో కొండ ప్రాంతంలో నివసిస్తున్న పేదలను ఇక్కడ నుంచి తొలగించి, రాజధాని ప్రాంతంలో స్థలాలిస్తామనే ప్రభుత్వ మాటలను నమ్మలేమని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గురువారం రాత్రి ఆ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ఇళ్లేసుకుని జీవిస్తున్నామని, ఇప్పుడు ఉన్నఫళంగా మరోప్రాంతానికి వెళ్లాలంటే లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెప్పారు. తమ వద్ద అంత ఆర్థిక స్తోమత లేదని చెప్పారు. విజయవాడ పరిసరాల్లోని కొండ ప్రాంతాల్లో అనేక మంది నివాసం ఉంటున్నారని, అక్కడ లేని ఇబ్బంది ఇక్కడెందుకని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడున్న తమ ఇళ్లకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సిఎం సభకు తాము వెళ్లబోమని స్పష్టం చేశారు. తమ సమస్యపై తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేస్తామని ప్రకటించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలను ఇక్కడి నుంచి తరలించడానికి ప్రభుత్వం పూనుకుందని, వీరికి తాము అండగా ఉంటామని చెప్పారు. వీరి ఇళ్లకు ప్రభుత్వం పట్టాలిచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి భారీ భద్రతా ఏర్పాట్లు

ఐదుగురు ఐపిఎస్‌ల పర్యవేక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/తుళ్లూరు

తుళ్లూరు మండలం వెంకటపాలెంలో శుక్రవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా రాజధాని రైతుల నుంచి ఎటువంటి నిరసనలు వ్యక్తం కాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. గుంటూరు రేంజి నుంచి వివిధ జిల్లాల పోలీసులు, అధికారులతోపాటు విజయవాడకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారులను రప్పిస్తున్నారు. గుంటూరు రేంజి ఐజి పాల్‌రాజ్ పర్యవేక్షణలో పల్నాడు, గుంటూరు ఎస్‌పిలతోపాటు విజయవాడ నుంచి డిసిపిలు రవీంద్రబాబు, విశాల్ గున్నీ తదితరులను కూడా రప్పించారు. దాదాపు 4వేల మంది పోలీసులను బందోబస్తుకు వినియోగిస్తున్నారు. జనసమీకరణకు గుంటూరు జిల్లా నుంచి 600 ప్రైవేటు బస్సులు, 300 ఆర్‌టిసి బస్సులను వినియోగించనున్నారు. ఎన్‌టిఆర్‌జిల్లా నుంచి ప్రైవేటు,ఆర్‌టిసి బస్సులు కలిపి మరో 600 బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. జనసమీకరణకు భారీగా వాహనాలను సమకూర్చడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గుంటూరు, ప్రకాశం, పల్నాడు, నల్గొండ, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల పరిధిలో వాహనాల రాకపోకలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తున్నారు. సిఎం సభలో ఎటువంటి నిరసన వ్యక్తం కాకుండా పోలీసు అధికారులు, నిఘా విభాగం గ్రామాలో ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు చేసే అవకాశం ఉంది.

సభకు భారీ ఏర్పాట్లు

వెంకటపాలెంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గుడికి ఎదురుగా సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సుమారు 20 ఎకరాలలో సభా ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం,ఆర్ అండ్ బి, పోలీసు తదితర శాఖలు సభా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సభా వేదిక కు కుడి వైపు వి ఐ పి లకు ప్రత్యేక గ్యాలరీ లను కేటాయించారు. మొత్తం 46 గ్యాలరీ ఏర్పాటు చేశారు.ఎండ తీవ్రతను దష్టిలో పెట్టుకొని సభకు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా సుమారు లక్ష వాటర్ పాకెట్ లను అధికారులు సిద్ధం చేస్తున్నారు.సభతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య,పంచాయతీ కార్మికుల సేవలను వినియోగించు కుంటున్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే మార్గాల్లో పిచ్చి చెట్లను తొలగించారు.సభకు దారితీసే మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.కష్ణా కరకట్ట రోడ్డు మార్గంలో విస్తత తనిఖీలు చేపట్టారు.ముఖ్యమంత్రి కరకట్ట గుండా కొత్తగా నిర్మించిన రోడ్డు మీదుగా సభా స్థలికి చేరు కుంటారు.రాజధాని రైతుల ఉద్యమం ను దష్టిలో పెట్టుకొని పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు.సభకు లక్ష మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నారు.సభకు రావాలని డ్వాక్రా మహిళలను యాని మే టర్లు ఫోన్ చేసి చెబుతున్నారు.టిడ్కో గహ లబ్ధిదారులు సభకు రావాలని గ్రామాల్లో మైక్ ప్రచారం జరిగింది.ఇదిలా ఉండగా రాజధాని రైతులు దీక్షా శిబిరాలలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నల్ల బెలూన్లు ఎగురవేసి నిర్ణయించు కున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో శిబిరాల వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించే అవకాశం భావిస్తున్నారు. కాగా మూడు రాజధానుల శిబిరం దగ్గర నుంచి సభ వరకు బహుజన పరిరక్షణ సమితి నాయకులు ర్యాలీ జరిపారు.

మంత్రుల పరిశీలన

సభా ఏర్పాట్లను మంత్రులు ఆది మూలపు సురేష్, జోగి రమేష్, విడదల రజనీ, మేరుగ నాగార్జున,ఎమ్మెల్సీలు ఎల్ అప్పి రెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్,తలశిల రఘురామ్,ఎంపి నంది గం సురేష్,మందపాటి శేషగిరిరావు,కత్తెర సురేష్ కుమార్, కలెక్టరు వేణు గోపాలరెడ్డి, సిఆర్‌డిఏ కమిషనర్ వివేక్ యాదవ్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు.



ఎన్‌టిఆర్ జిల్లా లబ్ధిదారులు 20,589 మంది

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 20,589 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. సర్కిల్-1 పరిధిలో 6,687 మందికి, సర్కిల్-2లో 6,234 మందికి, సర్కిల్-3లో 6,935 మందికి మంజూరైనట్లు విఎంసి అధికారులు తెలిపారు. వార్డుల వారీగా వివరాలిలా ఉన్నాయి.

వార్డు	లబ్ధిదారులు
1	920
2	043
3	024
4	030
5	034
6	181
7	021
8	005
9	024
10	009
11	020
12	010
13	012
14	003
15	050
16	040
17	1459
18	999
19	015
20	1312
21	1433
22	1211
23	0149
24	300
25	841
26	486
27	1167
28	410
29	144
30	034
31	142
32	067
33	116
34	038
35	027
36	753
37	192
38	611
39	804
40	1356
41	564
42	1052
43	347
44	082
45	054
46	065
47	021
48	029
49	016
50	037
51	025
52	708
53	178
54	404
55	037
56	040
57	025
58	092
59	040
60	149
61	231
62	124
63	033
64	011



మొదటి పేజీ తరువాయి



ఎంఎల్‌సి లక్ష్మణరావుకు వినతి పత్రం సమర్పిస్తున్న నేతలు

ఉద్యోగ, ఉపాధి కల్పన బాధ్యత ప్రభుత్వాలదే

బ్రాంచి నాయకులు, సిఐటియు, ఎపిజిఇఎ, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ యూనియన్, జిఐసి, ఎన్‌పిఆర్‌డి, ఎఐఐ, ఐసిఆర్ఇఎ, కెవిపిఎస్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్లకు చెందిన నాయకులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు ఆర్ట్, క్రాఫ్ట్ ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం

మచిలీపట్నంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆర్ట్, క్రాఫ్ట్, పిటిఐలు, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటిఎస్) అమలు, తదితర సమస్యలపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు, కార్యదర్శి ఎం.మస్తాన్ రావు, సిఐటియు కష్ణాజిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎంటిఎస్ అమలు చేయాలని, ఎస్‌జిటి స్కేల్ ప్రకారం రూ.32,670 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఎలోని కొన్ని విభాగాల్లో జీతాలు పెరిగినా పిటిఐలకు మాత్రం ఆరేళ్లుగా పెరగలేదని వివరించారు. పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ అనే పేరు తొలగించి, హాఫ్ డే పనిని ఫుల్ టైం చేస్తూ ఒకేషనల్ టీచరుగా పిలవాలన్నారు. జిఓ నెంబరు 73లోని ప్రతి అంశాన్ని అమలు చేయాలని కోరారు. జెవికె-4 కిట్స్ పంపిణీ విషయంలో పిటిఐని రిపోర్టింగ్‌కు మాత్రమే పరిమితం చేయాలన్నారు. వారికి ఇచ్చే రెమ్యూనిరేషన్ రూ.100 పెంచి రెమ్యూనరేషన్ ఖాతాలకు జమ చేయాలని కోరారు. అన్ని జిల్లాల ఎపిసి, పిటిఐల జీతాల బిల్లులు హెడ్‌మాస్టారు ఎస్ఎస్ఏకి పంపాలని, పాఠశాల హెచ్ఎంలకు జిల్లా సమగ్ర శిక్ష ఆఫీస్ వారు సర్క్యులర్ రూపంలో పంపాలని అన్నారు. పిటిఐలకు అనారోగ్య కారణాల రీత్యా పరస్పర బదిలీలు, స్పౌజ్ బదిలీలు జరపాలని కోరారు.

దిగ్బంధనంలో రాజధాని

సచివాలయాల ఉద్యోగులను కూడా సభకు రప్పిస్తున్నారు. వీరికీ వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారిపై రోజువారీగా సాగే భారీ వాహనాల రాకపోకలను మళ్లిస్తున్నారు. ఈమేరకు ఐజి పాలరాజ్ ఒక ప్రణాళిక రూపొందించారు. ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే వాహనాలను మంగళగిరి ప్రాంతంవైపు రానీయకుండా ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు సిఎం జగన్ రాజధానికి వస్తున్న నేపథ్యంలో ఎలా నిరసన తెలపాలన్న అంశంపై రైతు ప్రతినిధులు తర్జనభర్జనలు పడుతున్నారు. అలాగే సిఎం సభలో ఎటువంటి నిరసన వ్యక్తం కాకుండా పోలీసు అధికారులు డేగ కన్నుతో పరిశీలిస్తున్నారు. నిఘా విభాగం అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. మఫ్టీలో పోలీసులను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా వైసిపి ప్రభుత్వం ఈసభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాజధాని మార్పు వల్ల వ్యతిరేకతేమీలేదని చెప్పుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సిఎం కార్యాలయం నుంచి వస్తున్న సూచనలతో యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

40 వేల మంది తరలింపునకు ఏర్పాట్లు

286 సచివాలయాల పరిధిలో 20,589 మంది లబ్ధిదారులకు శుక్రవారం రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తారు. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, విఎంసి ఇన్చార్జి కమిషనర్ (ఎసిజి) ఎం శ్యామల, మేనేజర్ బి శ్రీనివాసరావు, డిఎస్ఒ కోమలి పద్మ తదితర అధికారులు గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించి జన సమీకరణపై సమీక్షించారు. 286 సచివాలయాలను 88 రూట్లుగా విభజించి, ప్రతి రూట్లోని లబ్ధిదారులతోపాటు ప్రజలను తరలించడానికి ఆర్‌టిసి బస్సులతోపాటు ప్రైవేటు వాహనాలు, పాఠశాలల బస్సులను ఏర్పాటు ఏర్పాటు చేశారు. మొత్తంగా 680 వాహనాలను ఏర్పాటు చేసినట్లు విఎంసి అధికారులు చెబుతున్నారు. అలాగే ఆర్‌టిసి ఆర్ఎం ఎంవై.దానం విజయవాడ నగరంతోపాటు జిల్లాలోని డిపో మేనేజర్లతో గురువారం తన చాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. ఇళ్ల స్థలాల పంపిణీ ఏర్పాట్లలో భాగంగా విఎంసి అసిస్టెంట్ ఇంజినీర్లు (ఎఇలు), డిఇలు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సర్వేయర్లు గత కొద్ది రోజులుగా రాజధాని ప్రాంతంలోని ఇళ్ల స్థలాల లేఅవుట్లలోనే ఉంటూ సాంకేతిక పరమైన పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే ఆర్‌టిసి సర్వీసులను అత్యధికంగా సిఎం సభకు తరలిస్తుండటంతో నగరంతోపాటు ఆయా రూట్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గుడివాడ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం చిన్నారులకు ఎస్.శిరీష చక్కని కథలు చెప్పి, వారితో కథలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది టి. ప్రవల్లిక, చిన్నారులు పాల్గొన్నారు.

29న సామూహిక రాయబారానికి తరలిరండి

ప్రజాశక్తి-గుడివాడ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు నిధులు పెంచాలని సిఐటియు జిల్లా నాయకులు ఆర్.సి.పి రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుడివాడ రూరల్ మండలం బొమ్మలూరు గ్రామంలో ఆయన పర్యటించి ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ.90 వేల కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.60 వేల కోట్లే కేటాయించిందన్నారు. దీనితో ఉపాధి పనులు తగ్గుతాయని, పనులు



కూలీలతో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలనీ, గతంలో ఇచ్చినట్లుగా సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని, పనిముట్లకు ఇచ్చే నగదును కూడా ఇప్పుడు తీసివేయడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడు కుటుంబానికి వంద రోజులు పనే కల్పిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులతో పాటుగా పని దినాలను కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న జిల్లా కలెక్టర్‌కి రాయబారం నడపడానికి వ్యవసాయ కార్మిక సంఘం ప్రణాళికను రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులందరూ



కూలీల సమస్యలు తెలుసుకుంటున్న శీలం నారాయణరావు

పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సామూహిక రాయబారానికి తరలిరండి.

మొవ్వ : గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో కోత పెడుతూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న తలపెట్టిన కలెక్టర్‌తో సామూహిక రాయభారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ఉపాధి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మొవ్వ మండల వ్యాప్తంగా పని ప్రదేశాల్లో విస్తృతంగా పర్యటించి ఉపాధి హామీ చట్టంపై కార్మికులకు అవగాహన కల్పించారు. సామూహిక రాయభారం కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దుచేయాలి

ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విఓఏలు ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం డిఆర్‌డిఎ ఏపిడి దాస్ కు వినతి పత్రం అందజేశారు. విఓఏ లు ఉపాధిని దెబ్బతీసే 3సంవత్సరాల కాలపరిమితి



ఎపిడి దాస్‌కు వినతిత్రాన్ని అందజేస్తున్న రూపాదేవి, ధనలక్ష్మి, రవి

సర్క్యులర్ రద్దుచేయాలనీ, , గ్రామ సమాఖ్యల మెర్జ్ ఆపాలనీ, సంఘాలను విడగొట్టడం కలపడం లాంటి పనులు సెర్ప్ అధికారులే చేశారని, విఓలను విలీనం చేయటంతో వేలాది మంది విఓఏలకు ఉపాధి పోతుందన్నారు. 15 సంఘాల లోపు ఉన్న విఓఎ లకు వేతనాలు చెల్లించలేదన్నారు. విఓ.ఏ గా ఉపాధి. కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జెండర్, వయస్సు, చదువు పేరుతో తొలగింపులు ఆపాలనీ, రూ 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి సి.హెచ్.రూపాదేవి,కె.ధనలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-ఉయ్యూరు

వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం అలవాటు చేసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరరావు కోరారు. స్థానికశాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు గురువారం మొక్కలు నాటి సంరక్షించడం, వాతావరణ సమతుల్యతకు చెట్టు అవసరాన్ని, ప్లాస్టిక్ వినియోగం అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు, పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లెక్కలు సులువుగా చేసే విధానంపై రిసోర్స్ పర్సన్ ఎం.వెంకటసాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఖోఖో, ఆటలు ఆడించారు. అటవీశాఖ అధికారి ఎం.శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి బి.రమణి పాల్గొన్నారు.

నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక బైపాస్ రోడ్డులోని కృష్ణవేణి ఐటిఐ కళాశాలలో ఎల్ అండ్ టి కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కొత్తగుండు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. మచిలీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లోని అభ్యర్థులు ఎల్ అండ్ టి, స్కై ఫై ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ కంపెనీలు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలు పొందాలని సూచించారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లోని ప్రయివేటు, గవర్నమెంటు ఐటిఐల్లో చదివిన, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలో పాల్గొనాలని కోరారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - గుడివాడ

దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్టు చేసి టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టూ టౌన్ పోలీసులు కథనం ప్రకారం టిడ్కో గృహాలకు సంబంధించిన రూ.16 వేలు విలువ గల ఎలక్ట్రికల్ ఎబి స్విచ్లు 4 ఉండి నాగేశ్వరరావు, కళ్యాణపు వంశీకృష్ణలు మార్కెట్ యార్డ్ వద్ద దొంగతనం చేసి వాటిని భీమవరం రైల్ గేట్ వద్ద వున్న గున్నర్తి నారాయణరావు అనే పాత ఇనుప కొట్టు వ్యాపారికి అమ్మారు. ముద్దాయిలు ముగ్గురిని గుడివాడ టూటౌన్ ఇన్స్‌స్పెక్టర్ బి.తులసీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ పి.నాగరాజు నిందితులను అరెస్టు చేసి గుడివాడ పిడిఎం కోర్టు వద్ద హాజరు పరచగాకోర్టు వారు రిమాండ్ విధించారు.

జంక్షన్‌లో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం)

ప్రచండ భానుడి ఉగ్రరూపంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో హనుమాన్ జంక్షన్‌లో పోలీసు స్టేషన్ ఎదుట ముస్లిం సోదరులు చలివేంద్రం ఏర్పాటు చేసి పాదచారులు,వాహనదారులు దాహర్తి తీర్చుతున్నారు. ఎండలు తీవ్రంగా మండిపోతున్న తరుణంలో ప్రజల దాహార్తి తీర్చడం మంచి పని అని ప్రజలు పేర్కొన్నారు.

రెండో దశ రీ సర్వేను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో 60 గ్రామాల్లో చేపట్టిన రెండో దశ రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం మంగళగిరి నుండి భూపరిపాలన ముఖ్య కమిషనర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే కార్యక్రమం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజబాబు, హాజరైన అధికారులు

సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని వారి చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్ రాజాతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండో దశ రీ సర్వే కార్యక్రమం 13 మండలాల్లోని 60 గ్రామాల్లో చేపట్టగా అందులో ఇప్పటివరకు 52 గ్రామాల్లోని 95,972 ఎకరాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తయ్యాయన్నారు. ఇంకా 8 గ్రామాల్లో 8,494 ఎకరాల్లో జరగాల్సి ఉందన్నారు. 34 గ్రామాల్లోని 59,511 ఎకరాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు. డిఎల్‌ఆర్ పనులు 14 గ్రామాల్లో పూర్తికాగా 20 గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు. గ్రామ సర్వేయర్ ఒక ఓఆర్ఐ తీసుకుని విఆర్‌ఓతో కలిసి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ కలిపి ఒకేసారి రీ సర్వే పూర్తి చేయాలన్నారు. తదుపరి భూ హక్కుదారులకు 9(2)నోటీసులను జారీ చేసి వారి ఆమోదం తీసుకొని నిర్ణీత కాలంలో డేటా ఎంట్రీలు గ్రామ సర్వే లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం విఆర్ఒ, తహశీల్దార్, ఆర్డీవో లాగిన్ లో నుంచి ఆ వివరాలు సంయుక్త కలెక్టర్ లాగిన్‌కు పంపాలన్నారు. తాజా డి ఎల్ ఆర్ నిబంధనల ప్రకారం అన్ని రకాల సవరణలు,మార్పులు గ్రామ సర్వేయర్ లాగిన్ లోనే చేయాలన్నారు. లేదంటే ఆ తదుపరి సంయుక్త కలెక్టర్ లాగిన్ లో చేయవలసి ఉంటుందన్నారు. డిఎల్‌ఆర్ తయారయ్యాక తహశీల్దార్‌కు అక్కడి నుంచి ఆర్డిఓ ద్వారా సంయుక్త కలెక్టర్‌కు పంపాలన్నారు. రీ సర్వే పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేయాలని ఇందులో పూర్తి బాధ్యత గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలదేనని స్పష్టంచేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్ ఓ ఆర్, భూముల కబ్జా, భూముల ఆక్రమణ వంటి అంశాల పట్ల తక్షణమే స్పందించి బాధితులను ఆదుకోవాలన్నారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా పేదలకు పట్టా భూములు పంపిణీ కోసం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

పథకాలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి

కలెక్టరేట్ (కృష్ణా) : జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్‌లో ఏయే అంశాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారో విశ్లేషించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా పటిష్టవంతంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి విద్య, వైద్యం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ జిల్లా ప్రగతి వివరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద 1902 కాల్ సెంటర్ల వచ్చిన గ్రీవెన్సు కు సంబంధించి జిల్లాకు చెందినవి 582 గ్రీవెన్సు రాగా వాటిలో 296 గ్రీవెన్సు పరిష్కరించగా, మిగతావి పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జెసి అపరాజిత సింగ్, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణరెడ్డి, జడ్పి సిఈవో జ్యోతిబసు, డిఎంఅండ్ హెచ్‌వో డా. గీతాబాయి, డిఇఒ తాహెరా సుల్తానా, డిఎల్డీవో సుబ్బారావు, సిపిఒ వై. శ్రీలత, తదితరులు విసిలో పాల్గొన్నారు.

బలవంతపు కొనుగోళ్లు ఆపేయాలి : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

సరుకులు కొనుగోలు చేయకపోతే కొత్త రుణాలు మంజూరు చేయబోమంటూ అధికారులు బెదిరించడం సరైంది కాదని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాడ శేషుబాబు విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అవనిగడ్డ మండలంలోని 889 డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న సభ్యులందరికీ చేత అవనిగడ్డలో ఏర్పాటుచేసిన చేయూత మార్ట్‌లో నెలకు రూ.3000 విలువగల సరుకులు కొనుగోలు చేయాలని అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయటం సరికాదన్నారు. సరుకులు కొనుగోలు చేసి వాటి రసీదు గ్రామ ఐక్య సంఘాలకు ఇస్తేనే గ్రూప్ సభ్యులకు కొత్త రుణాలు మంజూరు చేస్తామని చెబుతుండటం బాధాకరమన్నారు. పొదుపు సొమ్మును ఒక్కొక్క సభ్యుని చేత రూ.200 వరకు బలవంతంగా వసూలు చేసి చేయూత మార్ట్ ఓపెన్ చేయించడమే కాకుండా ప్రతినెలా సరుకులు కొనుగోలు చేయాలని దీనికి చేదోడు, ఆసరా ఇతర రుణాలకు సంబంధించి లింకు పెట్టడం అధికారులు బెదిరింపులకు పాల్పడడం అభ్యంతరకరమన్నారు.

జీతాల కోసం గ్రీన్ అంబాసిడర్ల ఎదురుచూపు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ గ్రామ పంచాయతీలో తడి చెత్త, పొడి చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్లకు ఐదు నెలలుగా జీతాలు రావడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి ఎంపీడీవోను కలిసే ప్రయత్నం చేశారు. ఎంపీడీవో వేరే కార్యక్రమానికి వెళ్లడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. తాము కష్టపడి పని చేస్తున్నప్పటికీ జీతాలు ఇవ్వడం లేదని కొందరికైతే 15 నెలలుగా కూడా జీతాలు రావాల్సి ఉందని



వేచివున్న గ్రీన్ అంబాజిడర్లు

తెలిపారు. ఉన్నతాధికారులు కలగజేసుకొని తమకు రావలసిన బకాయిలను తక్షణమే చెల్లించవలసిందిగా వారు డిమాండ్‌చేశారు. ఈ విషయమై పంచాయతీ అధికారి తోట శ్రీనివాసరావును వివరణ కోరగా ఏప్రిల్ నెలలో కొంత ఇచ్చామని మిగిలింది జూన్ నెల ఒకటోతేదీన సర్దుబాటు చేస్తామని చెప్పారు

శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్‌ను రద్దు చేయండి

ప్రజాశక్తి-గంపలగూడెం: శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్‌తో తమ పొలాలకు, ఆరోగ్యాలకు ప్రమాదం పొంచి ఉందని పలు గ్రామాల బాధితులు తెలిపారు. వినగడప పరిధిలోని శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్‌లో మరో రెండు మైనింగ్లకు అర్జీలు దాఖలయ్యాయి. వీటిపై ప్రజాభిప్రాయ సేకరణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు ఆర్డీవో వై.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ రెండు అనుమతులకు సంబంధించి వివిధ గ్రామాల ప్రజల నుంచి అభ్యంతరాలను



ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. అనుమతులు ఇవ్వడం, నిలిపివేయడం తమ చేతుల్లో ఉండదని చెప్పారు. ఈ సందర్భంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ బాంబు బ్లాస్ట్ వల్ల తమ గృహాలు నెర్రలిస్తున్నాయని, అధిక లోతు మైనింగ్‌తో వాటర్ పొల్యూషన్ ఉంటుందని, తమ పంటలు పండటంలేదని తెలిపారు. శ్రీ లక్ష్మి స్టోన్ క్రషర్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వీటిపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ శాఖ అధికారి పి ప్రసాదరావు, స్థానిక తహసిల్దార్ జి బాలకష్ణారెడ్డి, గువ్వల సీతారామిరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ చినసత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

'అబాన్స్'కు రూ.70.3 కోట్ల నికర లాభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రముఖ డైవర్సిఫైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అబాన్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన ఆర్థిక పనితీరుతో రూ.70.3 కోట్ల నికర లాభాన్ని సాధించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.రావు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. కంపెనీ వివిధ ఆర్థిక కొలమానాలతో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈఏడాది 14 శాతం వృద్ధి నమోదుచేసి గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. ఈబలమైన ఫలితాలతో పాటు అబాన్స్ హెూల్డింగ్స్ సంస్థ తన వ్యూహాత్మక విస్తరణ ప్రణాళికలకు సిద్ధమవుతున్నాయన్నారు. రానున్న కాలంలో సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

పారిస్ వెళ్లిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్యారీస్ వెళ్లారు. స్వచ్ఛ సర్వేక్షణ్-నగరాల పరిశుభ్రత, తీసుకోవాల్సిన చర్యలపై ప్యారీస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనేందుకు కమిషనర్ వెళ్లినట్లు విఎంసి అధికారులు వివరిస్తున్నారు. బుధవారం రాత్రి కమిషనర్ బయలు దేరి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం చేరుకొని అక్కడ నుంచి ప్యారీస్ చేరుకుంటారు. గురువారం నుంచి వచ్చే మంగళవారం వరకు కమిషనర్ నగరంలో ప్రజలకు అందుబాటులో లేనందున.. ఇన్‌చార్జి కమిషనర్‌గా ఎసిజి ఎం శ్యామల వ్యవహరిస్తారని విఎంసి అధికారులు వివరిస్తున్నారు. అయితే కమిషనర్ ప్యారీస్ వెళ్లిన విషయాన్ని బహిర్గత పరచడానికి అధికారులు సుముఖత చూపకపోవడం గమనార్హం.

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: విద్యార్థులు చదువు వలన కలిగే పరమార్థాన్ని తెలుసుకోవాలని అప్పుడే చదుపై తగు విధమైన శ్రద్ధ కలుగుతుందని గ్రంథాలయ అధికారి పి.సంపత్‌కుమార్ అన్నారు. గురువారం చిత్త రంజన్ శాఖాగ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. తొలుత విద్యార్థులతో కథలు చదివించడం, కథలు చెప్పించుట, బొమ్మలు గీయించంట, దేశ భక్తి గీతాలు పాడించుట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ యు.రమా యోగా నేర్పించుట, బి.వినోద్ కుమార్ జనరల్ నాలెడ్జ్‌లో శిక్షణ , గ్రంథాలయాలు వాటి విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్‌రికార్డ్ అసిస్టెంట్ కె. కె ప్రణీత గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

పునాది దశ నుంచే నాణ్యమైన విద్య అవసరం

సీమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పునాది దశనుంచే పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలలో సామర్థ్యాలను మెరుగుపరచి వారిలో ఆలోచనాత్మక, సజనాత్మక కత్యాలను నేర్పించడం ద్వారా ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దవచ్చని, దీనికి ఉపాధ్యాయులు బాధ్యతగా భావించాలని సీమ్యాట్ డైరెక్టర్ వి.ఎన్.మస్తానయ్య అన్నారు. విజయవాడ నిడమానూరులో ఆరు రోజుల పాటు పునాది అభ్యాస శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మస్తనయ్య మాట్లాడుతూ లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణతో జిల్లాల్లో ఉపాధ్యాయులకు శిక్షణా నైపుణ్యాలను అందించాలని, తద్వారా పిల్లల్లో అభ్యసనాంతరాలను తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నూతన విద్యా విధానాని అమలుపరచుటలో అగ్ర స్థానంలో ఉందన్నారు. వై యస్ ఆర్ ఫౌండేషన్ పాఠశాలను ఏర్పాటు చేసి వాటితో అంగన్వాడి కేంద్రాలను మిళితం చేసి, పునాది విద్యను బలోపేతం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్యకు వేలకోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సక్రమంగా వినియోగించుకొని జిల్లా స్థాయి లో మెరుగైన శిక్షణను ఉపాధ్యాయులందరికి అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ సంస్థ నుంచి సెంట్రల్ కంటెంట్ హెడ్, లీల పద్మలత మాట్లాడుతూ, పాఠశాల విద్య ఇంటినుంచే ప్రారంభమవుతుందని, తల్లి ఆది గురువుగా అవతరిస్తుందన్నారు. నేషనల్ పవర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ సునీతా మాట్లాడుతూ పాఠశాలలో చేరక ముందే ఎన్నో సామర్థ్యాలను సహజంగానే కలిగి ఉంటారని, వివిధ కత్యాల ద్వారా ఆ సామర్థ్యాలను వెలికి తీయడం ద్వారా పిల్లలను



చైతన్యవంతులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రథమ్ సంస్థకు చెందిన స్టేట్ కంటెంట్ హెడ్ సురేష్ మాట్లాడుతూ, సంసిద్ధత 1,2 లను, 4 సంవత్సరాల వయస్సులో సాధించవచ్చన్నారు. 1, 2 వ తరగతి చదువుతున్న 34 వేల మంది పిల్లలకు అలాగే 55 వేల మంది అంగన్వాడీ కార్యకర్తలకు ఈ శిక్షణ ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర మహిళా సభ నిర్వాహకురాలు కమల, స్టేట్ అకడమిక్ మనిటరింగ్ ఆఫీసర్ విజయ భాస్కర్, కార్యక్రమ కోఆర్డినేటర్ రమామణి, 13 జిల్లాలనుంచి 156 మంది కె ఆర్ పి లు(కీ రిసోర్సు పర్సన్లు), డైట్ అధ్యాపకులు, ఎస్సీఈఆర్టీ, సీమాట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం



సమావేశంలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాటిటీ పరిధిలో 29 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. కొండపల్లి సిపిఎం పట్టణ కమిటీ సమావేశం వెలగా లక్ష్మణరావు భవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 లక్షల సామర్థ్యం గల వాటర్ పంప్‌హౌస్ వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజల నీటి కష్టాలను తీర్చాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం మంచినీటి సమస్యను కూడా పరిష్కరించలేని స్థితిలో కొండపల్లి మున్సిపాలిటీ ఉందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, పట్టణ కమిటీ సభ్యులు ఎ.విఠల్‌రావు, ఇ.కొండలరావు, బి.వెంకటేశ్వరరావు, కె.బేబీసరోజిని, రామసీత పాల్గొన్నారు.

కమిషనర్‌కు నోటీసులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మహిళా సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు టిడిపి కౌన్సిలర్ చుట్టుకుదురు శ్రీనివాస్ స్పందనలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మే 31న ఉదయం 11 గంటలకు కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ విచారణ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్‌కు నోటీసులు జారీ చేశారు.

మహానాడును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కంచికచర్ల: ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు రాజమహేంద్రవర లో జరిగే టిడిపి మహానాడును జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర పరిశీలకులు కనుపర్తి శ్రీనివాసరావు కోరారు. మహానాడు జయప్రదం చేయాలని గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మహానాడులో చర్చించి రానున్న రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పది వేల మార్కు దాటిన ఎంజి కార్ల విక్రయాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎం. జి. మోటార్స్ ఇండియా విజయ వంతమైన జడ్. ఎస్ఇవి కారు విక్రయాలు పది వేల మార్క్‌ను అధిక మించినట్లు సంస్థ హెడ్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సరికొత్త జడ్ ఎస్ఈవి రూ.23.38 లక్షలు, రూ.27.29 లక్షలు ధరలతో రెండు వేరియంట్ లలో అందుబాటులో వుందని తెలిపారు. జడ్ ఎస్ ఈ వి 6 ఛార్జింగ్ ఎంపికలతో వస్తుందని అన్నారు. సూపర్ ఫాస్ట్ చార్జర్లు, ఎసి ఫాస్ట్ ఛార్జర్, పోర్టబుల్ ఛార్జర్‌లతో లభిస్తుందని తెలిపారు. మెరుగైన సేఫ్టీ, ఇంటిగ్రేటెడ్ లెవెల్, బెటర్ డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెంట్ రేటింగ్ వుందని తెలిపారు. ఇది 176 పి ఎస్ యొక్క అత్యుత్తమ పవర్ అందించే కొత్త శక్తి వంత మైన మోటార్ తో అమర్చబడిందనీ అన్నారు.

సమస్యలు పరిష్కరించాలి ఉద్యోగుల రిలే దీక్ష

ప్రజాశక్తి-మైలవరం: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపిజిఈఎ మైలవరం తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వివి సత్యనారాయణబాబు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన అదే రోజు అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల



చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ కెవిఎస్ నారాయణ, జాన్సన్, రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసులు, మైలవరం అధ్యక్షులు సుధా తదితరులు పాల్గొన్నారు.

లుపిన్ డయాగ్నోస్టిక్స్ శాటిలైట్ లాబొరేటరీ ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అంతర్జాతీయంగా ఫార్మా అగ్రగామి లుపిన్ లిమిటెడ్ నగరంలో తమ శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారంభించి నట్లు సంస్థ సీ. ఇ. ఓ. రవీంద్ర కుమార్ తెలిపారు. ఎంజీరోడ్డులోని వివంత హెూటల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశం అంతటా లుపిన్ కు ఉన్న 27 లేబరేటరీ, 410కి పైగా సేకరణ కేంద్రాలతో కూడిన లుపిన్ డయాగ్నోస్టిక్స్ విస్తత నెట్‌వర్క్‌ను సంపూర్ణం చేస్తుందని వెల్లడించారు. ఈ విస్తరణ సమగ్ర రోగనిర్ధారణ పరిష్కారాలను అందించడానికి, రోగనిర్ధారణ పరిశ్రమలో దాని స్థానాన్ని బలోపేతం చేయడానికి లుపిన్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. నగరంలోని లుపిన్ ల్యాబొరేటరీ సాధారణ, ప్రత్యేక పరీక్షలతో పాటు, విస్తతమైన రోగనిర్ధారణ సేవలను అందిస్తుందని, క్లినికల్ పాథాలజీ, మైక్రోబయాలజీ, హెమటాలజీ, బయోకెమిస్ట్రీ, సెరాలజీ, ఇమ్యునాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యాధుల నిర్వహణ, తగిన చికిత్సను గుర్తించడంలో ఖచ్చితమైన రోగ నిర్ధారణ తొలి అడుగుగా నిలుస్తుందని రవీంద్ర కుమార్ అన్నారు. నాణ్యమైన డయాగ్నస్టిక్ సేవలను సరసమైన ధరలో భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లుపిన్ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ ప్రియాంక చావ్డా పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-మైలవరం: వలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకే అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో వలంటీర్లను గురువారం సన్మానించారు. క్షేత్రస్థాయిలో వాలంటీర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు, రెడ్డిగూడెం, మైలవరం మండలాలకు చెందిన వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

